


టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్
అంతర్జాతీయ సమాచారపత్రిక
నూతన యెరూషలేము ప్రపంచవ్యాప్త సంఘములు

పాస్టర్ టోనీ అలామో | అలామో క్రిస్టియన్ నేషన్ | సంచిక 23400

# దేవునిని ఎలా సమీపించాలి


పాస్టర్ టోనీ అలామో
1986లో తీసిన ఫొటో

**టోనీ అలామో**

ప్రకటన 3:14-17 చెప్తుంది, “లవొదికయలో (టర్కీలో ఉన్నది) ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము: 'ఆమెన్' అనువాడును (యేసు), నమ్మకమైన సత్యసాక్షియు (యేసు), దేవుని సృష్టికి ఆదియునైన వాడు చెప్పు సంగతులేవనగా; 'నీ క్రియలను నేను (యేసు) ఎరుగుదును, నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు; నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు. (నీవు నులివెచ్చగా ఉండటం కంటే వీటిలో ఏదైన ఒక విధంగా ఉండి ఉండాలని నేను కోరుకుంటున్నాను, కాని నీవు నులివెచ్చగా ఉన్నావు!) నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోట (నా శరీరము) నుండి ఉమ్మివేయ ఉద్దేశించుచున్నాను'. నీవు నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు”.

నేటి కోటీశ్వరులను, లక్షాధికారులను ఇది గుర్తుచేస్తుంది. ప్రస్తుత ప్రపంచంలో వాళ్లు ఎప్పటికీ జీవిస్తారని మూర్ఖంగా నమ్ముతారు (కీర్తన 49:6-14). వాళ్లు నిత్యమూ పరలోకంలో గాని నరకంలో గాని జీవిస్తారు; వాళ్లు పశ్చాత్తాపము చెందితే పరలోకంలో, పశ్చాత్తాపము చెందకపోతే నరకంలో.

లూకా 16:19-31 చెప్తుంది, “ధనవంతుడొకడుండెను, అతడు ఊదారంగు బట్టలును సన్నపు నార వస్త్రములును ధరించుకొని ప్రతిదినము బహుగా సుఖపడుచుండువాడు. లాజరు అను ఒక దరిద్రుడుండెను. వాడు కురుపులతో నిండినవాడై ధనవంతుని యింటి వాకిట పడియుండి అతని బల్లమీద నుండి పడు రొట్టెముక్కలతో ఆకలి తీర్చుకొనగోరెను. అంతేకాక కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను. ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతలచేత అబ్రాహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనిపోబడెను (పరలోకమునకు). ధనవంతుడు కూడ చనిపోయి పాతిపెట్టబడెను. అప్పుడతడు పాతాళములో బాధపడుచు, కన్నులెత్తి దూరమునుండి అబ్రాహామును అతని రొమ్మున (ఆనుకొనియున్న) లాజరును చూచి 'తండ్రివైన అబ్రాహామా, నాయందు కనికరపడి, తన వ్రేలికొనను నీళ్లలో ముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము; నేను ఈ అగ్నిజ్వాలలో యాతనపడుచున్నాను', అని కేకలువేసి చెప్పెను.

“అందుకు అబ్రాహాము, 'కుమారుడా, నీవు నీ జీవితకాలమందు నీకిష్టమైనట్టు సుఖము అనుభవించితివి. ఆలాగుననే లాజరు కష్టము అనుభవించెనని జ్ఞాపకము చేసికొనుము; ఇప్పుడైతే వాడు ఇక్కడ నెమ్మది పొందుచున్నాడు, నీవు యాతన పడుచున్నావు. అంతేకాక ఇక్కడనుండి మీ యొద్దకు దాటగోరువారు దాటి పోజాలకుండునట్లును, అక్కడి వారు మాయొద్దకు దాటి రాజాలకుండునట్లును, మాకును మీకును మధ్య మహా అగాధముంచబడియున్నది', అని చెప్పెను. అప్పుడతడు 'తండ్రీ, ఆలాగైతే నాకు ఐదుగురు సహోదరులున్నారు. వారును ఈ వేదనకరమైన స్థలమునకు రాకుండ వారికి సాక్ష్యమిచ్చుటకై నా తండ్రి యింటికి వాని పంపవలెనని నిన్ను వేడుకొనుచున్నాను', అనెను. అందుకు అబ్రాహాము 'వారియొద్ద మోషేయు ప్రవక్తలును ఉన్నారు; వారి మాటలు వినవలెను', అని అతనితో చెప్పగా అతడు 'తండ్రివైన అబ్రాహామా, ఆలాగు అనవద్దు; మృతులలోనుండి ఒకడు వారియొద్దకు వెళ్లిన యెడల వారు మారుమనస్సు పొందుదురు', అని చెప్పెను. అందుకతడు 'మోషేయు ప్రవక్తలును (చెప్పిన మాటలు) వారు విననియెడల మృతులలో నుండి ఒకడు లేచినను వారు నమ్మరు', అని అతనితో చెప్పెననెను”.

దీనిని సులువుగా నిరూపించవచ్చు. యేసు మృతులలోనుండి లేచిన తర్వాత పరలోకానికి ఎక్కిపోవడాన్ని ఐదువందల మందికి[1] పైగా చూచారు, అయినను ప్రజలు ఇంకా నమ్మరు.

ధనవంతుడు ప్రార్థించడానికి ఎంచుకున్న సమయం సరియైనది కాదు. మనం నిత్యత్వము యొక్క ఇటు వైపు ప్రార్థించాలి గాని నరకానికి వెళ్ళిపోయిన తర్వాత కాదు.[2] దేవుడు విశ్వాన్ని సృజించినపుడు, సృజించబడినవాడు ఆయన పరిపూర్ణతలో, ఆశీర్వాదంలో పాలిభాగస్తుడు కావాలనే ఒక్క ఉద్దేశంతో సృజించారు. దానిలో ఆయన ప్రేమను, జ్ఞానాన్ని, శక్తిని కనుపర్చారు.

(తరువాయి 2వ పేజీలో)

**1** అపొస్తలుల కార్యములు 1:1-11, 1 కొరింథీయులకు 15:3-6 **2** 1 దినవృత్తాంతములు 28:9, 2 దినవృత్తాంతములు 7:14, 15:2, 19:3, సామెతలు 1:20-33, 8:17, యెషయా 55:6-7, యిర్మియా 9:23-24, ఆమోసు 5:6-8, మత్తయి సువార్త 7:7-8, మార్కు సువార్త 11:20-24, హెబ్రీయులకు 9:27

## దేవునిని ఎలా సమీపించాలి

(1వ పేజీ నుండి)

ధనవంతుడు ఈ మంచి గుణాలను లాజరు పట్ల గాని ఇతర ఎవరి పట్ల కూడా ప్రదర్శించలేదు కాని సరికాని సమయంలో, సరికాని ప్రార్థనతో దేవునిని పిలుస్తాడు.

దేవుని కోరిక ఏమిటంటే, సృజించబడిన జీవులు ఆయన మంచితనాన్ని, మహిమను పొందుకోగలిగినంత వారికి ఇవ్వడం చేత వారిలో, వారి ద్వారా ఆయనను బయలుపర్చుకోవటమే. ధనికుని ధనం వీటన్నిటిని పొందుకునే సామర్థ్యం లేకుండా ఉండటానికి కారణమయ్యింది.[3] ఈ బంధం ఒక మనిషి తనకై తాను పొందుకోగలిగినది కాదు. అది, ప్రార్థనలో దేవుని నుండి రావలసిందే. దానిని కల్గియుండటం లేదా దానిని విడనాడటమనే దాని మీద మానవునికి హక్కు లేదు – అది ఎటువంటివిధమైనదైన. కాని దేవుడు నిత్యజీవియై, నిత్యం ఉండిన, నిత్యం క్రియలు చేస్తున్నవానిగా, అన్ని విషయాలను ఆయన వాక్కు అనే శక్తి చేత నిలబెడుతూ, అన్ని విషయాలు ఆయన మూలంగా కలిగియున్నవాడు.[4] దేవునితో మానవునికి ఉన్న సంబంధం కేవలం విడనాడబడని, ఖచ్చితమైన, విశ్వజనిత ఆధారితమైనది. అందుకనే ఎల్లప్పుడూ ప్రార్థించడం, విడువకుండా ప్రార్థించడం చాలా ఆవశ్యకం.[5] మనం నిలబడటానికి దేవునితో ఎల్లప్పుడు సంబంధము కలిగి (అంటిపెట్టుకుని) ఉండాలి.

దేవుడు ఆయన శక్తి చేత ఒకప్పుడు సృష్టిని సృజించడం ఎంత సత్యమో, అదే శక్తి చేత ఆయన ప్రతి క్షణం విశ్వాన్ని నడిపించడమే కాకుండా తన పరిశుద్ధాత్మ చేత జన్మించబడిన ప్రతి క్రైస్తవుడిని చూడటం కూడా అంతే సత్యం. క్రైస్తవులమని అనబడే మనం మన ఆవిర్భావాన్ని, మన ఉనికి యొక్క మొదటి ప్రారంభం వైపు తిరిగి చూసి, మనకు కల్గినదంతా మనం దేవునికి అచ్చియున్నామని ఒప్పుకోవాలి. ఇప్పటికీ నిత్యత్వమంతటికీ, ఏమిటంటే, మన శరీరాలను సమర్పించుకోవడమే ఇప్పుడూ ఎల్లప్పుడూ మన ప్రధాన ఆసక్తి, మన ఉన్నత గుణం మరియు మన ఒకే సంతోషం. అప్పుడు వాటిలో దేవుడు నివసించచగల్గి, ఆయన శక్తిని, మంచితనాన్ని నింపుతారు (రోమీయులకు 12:1). ధనవంతుడు ఇవేమి కల్గియుండలేదు.

అప్పుడు గర్వము, లేదా దేవుని పట్ల సాత్వీక లోపము, ప్రతిపాపము మరియు దుర్మార్గానికి మూలము.[6] ఇప్పుడు పడిపోయిన దూతలు తమవైపు తాము స్వాతిశయము (దీనికర్థం స్వ-సంతృప్తితో నిజమైన అపాయాలు లేదా లోటుపాట్లు గురించి తెలియనితనంతో) చూచుకోసాగారు. ఇది వారి అవిధేయతకు దారితీసి, పరలోకపు వెల్గునుండి వెలుపలి చీకటిలోనికి (నరకంలోనికి) పడవేయబడ్డారు.[7] అయినను, సర్పము (సాతాను), దేవుని వలె తాను కావాలనే దాని కోరికను, దాని గర్వమనే విషాన్ని, మన ఆది (ఆదాము, హవ్వ) తలిదండ్రుల హృదయములోకి ఊదినపుడు, వాళ్లు కూడా తమ ఆధిక్యత స్థితి నుండి ప్రస్తుతం మానవుడు మునిగి ఉన్న దుస్థితికి పడిపోయారు.[8] పరలోకంలో మరియు భూమ్మీద గర్వము మరియు స్వీయ ఘనతలు (వాటికన్ యొక్క యు.ఎన్. అంత్యక్రీస్తు ప్రభుత్వం మరియు మోసపర్చబడిన లోకపు జనాభా లాగ) నరకపు శాపము మరియు పుట్టుకకు ద్వారము.

సాత్వీకానికి దేవుని అర్థమేమిటంటే, మనం ఆయన ఆజ్ఞానుసారంగా చేయడం, ఆయనకు అణకువగా ఉండాలి గాని మానవునికి కాదు.[9] మనం, క్రైస్తవులుగా, ఆత్మలను గెలుచుకునేవారిగా ఉండాలి (ఆత్మలను క్రీస్తువైపుకు నడిపించే వారిగా).[10] రక్షించబడినప్పుడు, పరిశుద్ధాత్మ శక్తిని, త్రియేక దేవునిని మనలో నివసించడానికి మనం అనుమతించాలి. అదే కాకుండా మనకు ఏమి సంభవించినా మనల్ని మనం సిద్ధంగా ఉంచుకోవాలి. త్రియేక దేవుని ఆత్మ మనలో నివశించినట్లైతే, మనం దేనికైనా సిద్ధమే, మనం సిద్ధంగా ఉన్నట్లైతే, మనం సిద్ధపడాల్సిన అవసరం లేదు.

మనం ప్రార్థించినపుడు, దేవుడు మన కొరకు సమస్తము చేస్తారని మనం ప్రార్థించాలి. యేసు కూడా అదే చెప్పారు, "...కుమారుడు తనంతట తాను ఏదియు చేయనేరడు" (యోహాను 5:19). "నా అంతట నేనే ఏమియు చేయలేను: నేను వినునట్లుగా తీర్పు తీర్చుచున్నాను: నన్ను పంపిన వాని చిత్తప్రకారమే చేయగోరుదును గాని నా యిష్ట ప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది" (యోహాను 5:30). "నేను మనుష్యులవలన మహిమ పొందను" (యోహాను 5:41). "నా ఇష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు" (యోహాను 6:38). "నేను చేయు బోధ నాది కాదు" (యోహాను 7:16). "నా యంతట నేనే రాలేదు" (యోహాను 7:28). "నా అంతట నేనే ఏమి చేయను" (యోహాను 8:28). "నా అంతట నేనే వచ్చియుండలేదు, ఆయన నన్ను పంపెను" (యోహాను 8:42). "నేను నా మహిమను వెదకుట లేదు" (యోహాను 8:50). "నేను మీతో చెప్పుచున్న మాటలు నా అంతట నేనే చెప్పుట లేదు" (యోహాను 14:10). "మీరు వినుచున్న మాట నా మాట కాదు" (యోహాను 14:24).

మనల్ని మనం రిక్తులనుగా చేసుకుని దైవ స్వభావంతో నింపబడి యుండటం ప్రాముఖ్యం.[11] యేసు, పరిశుద్ధాత్మ చేత, మనలో సంపూర్ణంగా ఉండవలసినవాడు. క్రీస్తు శరీరంలో దైవ స్వభావం, త్రిత్వము యొక్క సంపూర్ణత నివశిస్తుంది (కొలొస్సయులకు 2:9-10). మనం ఆయన (యేసు) ను వెదకినపుడు యేసు మనకు సమస్తమును బోధిస్తారు.[12]

మనల్ని నడిపించే ఆయన బోధలో కొన్ని మత్తయి 25:31-46 లో కనిపిస్తాయి. అది ఏమి చెప్తుందంటే, "తన మహిమతో మనుష్యకుమారుడు (యేసు) ను ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండును. అప్పుడు సమస్త జనములు ఆయనయెదుట పోగు చేయబడుదురు; గొల్లవాడు మేకలలో నుండి గొర్రెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొర్రెలను ఎడమవైపున మేకలను నిలువబెట్టును. అప్పుడు రాజు (యేసు) తన కుడివైపున ఉన్నవారిని చూచి, 'నా తండ్రిచేత ఆశీర్వదింపబడినవారలారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి; దప్పిగొంటిని నాకు దాహమిచ్చితిరి, పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి; దిగంబరినై యుంటిని, నాకు బట్టలిచ్చితిరి; రోగినై యుంటిని, నన్ను చూడ వచ్చితిరి; చెరసాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరి', అని చెప్పును. అందుకు నీతిమంతులు, 'ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకాహార మిచ్చితిమి? నీవు దప్పిగొని యుండుట చూచి దాహమిచ్చితిమి? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను, చూచి, నీ యొద్దకు వచ్చితిమి', అని ఆయనను అడిగెదరు. అందుకు రాజు, 'మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను', అని వారితో అనును.

"అప్పుడాయన యెడమవైపున ఉండువారిని చూచి, 'శపింపబడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని

---

**3** యోబు 21:7-19, సామెతలు 18:11-12, 28:11, మత్తయి సువార్త 6:19-21, 19:16-26, లూకా సువార్త 12:15-21, 1 తిమోతికి 6:17-19, యాకోబు పత్రిక 1:9-11, 2:1-10, 5:1-6 **4** ఎఫెసీయులకు 3:9-11, కొలొస్సయులకు 1:16-17, హెబ్రీయులకు 1:1-3, ప్రకటన గ్రంథము 10:5-6 **5** కీర్తనలు 34:1, మత్తయి సువార్త 26:41, లూకా సువార్త 11:5-10, 18:1, 21:36, 22:40,46, అపొస్తలుల కార్యములు 2:42, 6:4, రోమీయులకు 12:12, ఎఫెసీయులకు 6:17-18, ఫిలిప్పీయులకు 4:6, కొలొస్సయులకు 4:2, 1 తిమోతికి 2:8, యాకోబు పత్రిక 5:16-18, 1 పేతురు 4:7, యూదా పత్రిక 20-21 **6** 2 దినవృత్తాంతములు 32:24-26, కీర్తనల గ్రంథము 10:2-11, 73:3-12, సామెతలు 16:5, 18-19, 18:10-12, 21:4, 29:23, యిర్మియా 13:15-18, యెహెజ్కేలు 16:49-50, దానియేలు 4:30-37, హోషేయ 5:5, 7:10, మార్కు సువార్త 7:14-23, 1 యోహాను 2:15-16 **7** యెషయా 14:6-20, యెహెజ్కేలు 28:12-19, లూకా సువార్త 10:18, 2 పేతురు 2:4, యూదా పత్రిక 6, ప్రకటన గ్రంథము 12:3-4, 7-11 **8** ఆదికాండము 3:1-19, రోమీయులకు 5:12-14, 1 కొరింథీయులకు 15:21-22 **9** నిర్గమకాండము 19:3-6, 1 సమూయేలు 15:16-23, కీర్తనలు 51:16-17, 103:17-18, సామెతలు 21:3, యెషయా 66:1-2, మీకా 6:8, మత్తయి సువార్త 5:3, 7:21-27, లూకా సవార్త 14:33, యోహాను సువార్త 5:30, 8:31-32, 14:21-24, అపొస్తలుల కార్యములు 4:13-20, 5:25-29, ప్రకటన గ్రంథము 22:7, 14-15 **10** యెహెజ్కేలు 3:16-21, మత్తయి సువార్త 7:17-21, 22:1-14, 25:14-30, 28:18-20, మార్కు సువార్త 4:2-20, 16:15-16, లూకా సవార్త 24:46-48, యోహాను సువార్త 15:1-8, 16, 17:18, అపొస్తలుల కార్యములు 1:8, రోమీయులకు 1:15-18, 7:4-6, 10:13-15, 1 కొరింథీయులకు 9:16-24, 2 కొరింథీయులకు 5:17-21, 2 తిమోతీయులకు 4:1-5 **11** మత్తయి సువార్త 10:37-39, 13:44-46, లూకా సువార్త 9:23-26, యోహాను సువార్త 14:21-27, అపొస్తలుల కార్యములు 1:8, 2:38-39, 5:30-32, ఎఫెసీయులకు 3:14-21, ఫిలిప్పీయులకు 3:8-11 **12** మార్కు సువార్త 13:11, యోహాను సువార్త 14:26, 16:13-15, 1 యోహాను 2:27

టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ ని ద్వారా అనుసరించండి



www.alamoministries.com

దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్ని లోనికి పోవుడి. నేను ఆకలి గొంటిని, మీరు నాకు భోజనము పెట్టలేదు; దప్పిగొంటిని, మీరు నాకు దాహమియ్యలేదు; పరదేశినై యుంటిని, మీరు నన్ను చేర్చుకొనలేదు; దిగంబరినై యుంటిని, మీరు నాకు బట్టలియ్యలేదు; రోగినై చెరసాలలో ఉంటిని, మీరు నన్ను చూడ రాలేదు', అని చెప్పును. అందుకు వారును, 'ప్రభువా, మేమెప్పుడు నీవు ఆకలిగొని యుండుటయైనను, దప్పిగొనియుండుటయైనను, పరదేశివై యుండుటయైనను, దిగంబరివై యుండుటయైనను, రోగివైయుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను చూచి, నీకు ఉపచారము చేయకపోతిమి', అని ఆయనను అడిగెదరు. అందుకాయన, 'మిక్కిలి అల్పులైన వీరిలో ఒకనికైనను మీరు ఈలాగు చేయలేదు గనుక నాకు చేయలేదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను', అని వారితో అనును. వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు".

మత్తయి 16:26 చెప్తుంది, "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును (ఆత్మను) పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా ఏమి ఇయ్యగలడు (ఆత్మను)?"

పాత నిబంధనలోని, కొత్త నిబంధనలోని దేవుని పిల్లలందరూ తమని విరోధి శ్రమపెడ్తున్నపుడు దేవునికి ప్రార్థించేవారు. దేవుడు వారి పక్షాన పోరాడాలని వాళ్లు ప్రార్థించేవారు. వాళ్లు దేవునికి "నేను సాతానుని గద్దిస్తున్నాను" అని మొఱపెట్టినపుడు అది పనిచేసేది; కాని వాళ్లు, "దేవా, మా కొరకు పోరాడు! మీరు మా కోసం పోరాడకపోతే, మేము గెలవలేము. కాని మీరు మా కోసం పోరాడితే, మేము ఓడిపోలేము. ప్రభువా, మీరెప్పుడూ ఒక యుద్ధాన్ని కూడా ఓడిపోలేదు. కనుక మీరు మా కోసం పోరాడాల్సిన అవసరముంది. మా విరోధులు మా తల మీద వెంట్రుకుల కన్నా ఎక్కువ మందున్నారు. నరకపు ద్వారాలు మీ సంఘానికి వ్యతిరేకంగా నిలువలేవని మీరు చెప్పారు. తండ్రియైన దేవా మీకు మా కృతజ్ఞతలు, యేసు, విజయానికి మీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము", అని మొఱపెట్టినపుడు దేవుడు వారికోసం అధికంగా కదల్చబడ్డారు. ప్రతి క్రైస్తవుడు: యేసుని నామంలో విజయం కోసం మాతో ప్రార్థించండి.

నేటి క్రైస్తవుల పరిస్థితి అంతటిలో ఎలా ప్రార్థించాలో అనే దానికి వాక్యంలో ఒక ఉదాహరణ 2 దినవృత్తాంతములు 20:6-13 లో కనిపిస్తుంది. అది ఏమి చెప్తుందంటే, "(రాజైన యెహోషాపాతు యూదా యెరూషలేము జనులమధ్యను నిలువబడి), 'మా పితరుల దేవా యెహోవా, నీవు పరలోకమందు దేవుడవై యున్నావు. అన్యజనుల రాజ్యములను ఏలువాడవు నీవే; నీవు బాహుబలము గలవాడవు, పరాక్రమము గలవాడవు, నిన్నెదిరించుటకు ఎవరికిని బలము చాలదు. నీ జనులైన ఇశ్రాయేలీయుల యెదుటనుండి ఈ దేశపు కాపురస్థులను తోలివేసి, నీ స్నేహితుడైన అబ్రాహాముయొక్క సంతతికి దీనిని శాశ్వతముగా ఇచ్చిన మా దేవుడవు నీవే. వారు అందులో నివాసము చేసి, కీడైనను యుద్ధమైనను తీర్పైనను తెగులైనను కరువైనను, మామీదికి వచ్చినప్పుడు మేము ఈ మందిరము ఎదుటను నీ యెదుటను నిలువబడి, ఎందుకంటే మీ నామము ఈ మందిరములో ఉంది, మా శ్రమలో నీకు మొఱ్ఱపెట్టిన యెడల నీవు ఆలకించి మమ్మును రక్షించుదువని అనుకొని, యిచ్చట నీ నామఘనత కొరకు ఈ పరిశుద్ధ స్థలమును కట్టించిరి.

"'ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నుండి వచ్చినప్పుడు నీవు వారిని అమ్మోనీయులతోను మోయాబీయులతోను శేయీరు మన్యవాసులతోను యుద్ధము చేయనియ్యలేదు గనుక ఇశ్రాయేలీయులు వారిని నిర్మూలము చేయక వారియొద్ద నుండి తొలగిపోయిరి. మేము స్వతంత్రించుకొనవలెనని నీవు మా కిచ్చిన నీ స్వాస్థ్యములో నుండి మమ్మును తోలివేయుటకై వారు బయలుదేరి వచ్చి మాకెట్టి ప్రత్యుపకారము చేయుచున్నారో దృష్టించుము. మా దేవా, నీవు వారికి తీర్పుతీర్చవా? మా మీదికి వచ్చు ఈ గొప్ప సైన్యముతో యుద్ధము చేయుటకును మాకు శక్తి చాలదు; ఏమి చేయుటకును మాకు తోచదు; నీవే మాకు దిక్కు', అని ప్రార్థన చేసెను. యూదావారందరును తమ శిశువులతోను భార్యలతోను పిల్లలతోను యెహోవా సన్నిధిని నిలువబడిరి".

వాళ్లు ఈ విధంగా ప్రార్థించినపుడు దేవుడు అన్నారు, "ఈ యుద్ధములో మీరు పోట్లాడవలసిన నిమిత్తము లేదు; యూదావారలారా, యెరూషలేము-వారలారా, మీరు యుద్ధపంక్తులు తీర్చి నిలువబడుడి; మీతో కూడ నున్న యెహోవా దయచేయు రక్షణను మీరు చూచెదరు; భయపడకుడి, జడియకుడి, రేపు వారి మీదికి పోవుడి, యెహోవా మీతో కూడ ఉండును" (2 దినవృత్తాంతములు 20:17).

మరుసటి ఉదయం యూదావారు వచ్చినపుడు, "యెహోవా యూదా వారి మీదికి వచ్చిన అమ్మోనీయులమీదను మోయాబీయులమీదను శేయీరు మన్యవాసుల మీదను మాటుగాండ్రను పెట్టెను గనుక వారు హతులైరి. అమ్మోనీయులును మోయాబీయులను శేయీరు మన్యనివాసులును బొత్తిగా చంపి నిర్మూలము చేయవలెనని పొంచి యుండి వారిమీద పడిరి; వారు శేయీరు కాపురస్థులను కడముట్టించిన తరువాత తమలో ఒకరి నొకరు చంపుకొనుటకు మొదలుపెట్టిరి. యూదా వారు అరణ్యమందున్న కాపరుల దుర్గము దగ్గరకు వచ్చి సైన్యము తట్టు చూడగా వారు శవములై నేలపడియుండిరి. ఒకడును తప్పించుకొనలేదు" (2 దినవృత్తాంతములు 20:22-24).

యేసు మనకోసం పోరాడటం మనకు కావాలి. మనకోసం పోరాడమని మనం ఆయనకు మనస్ఫూర్తిగా ప్రార్థించినపుడు, ఆయన అలాగ చేస్తారు. తండ్రియైన దేవుడు, యేసు మరియు పరిశుద్ధాత్మ మన ఒకే ఒక నిరీక్షణ. అందుకనే ప్రార్థనలో నిలకడగా ఉండేటట్లు చూసుకోండి. దేవుడు మనకోసం కొనసాగేలాగున యేసు నామంలో ప్రార్థన ద్వారా దేవుని సింహాసనాన్ని చేరుకోండి.

(తరువాయి 4వ పేజీలో)



రిడీమర్ మిషన్స్ సంఘం నుండి ఘనా లోని పాస్టర్ అలామో గారి ప్రచురణ పంపిణీదారులు.

## భారతదేశం

నా ప్రియమైన టోనీ అలామో క్రైస్తవ పరిచర్యలకు,

మా ప్రాంతంలో ప్రభువు పని నిమిత్తము మీరు పంపిన క్రైస్తవ ప్రచురణలను బట్టి మీకు చాలా కృతజ్ఞతలు. మీ అద్భుతమైన ప్రచురణల చేత మేమంతా నిజంగా ఎంతగానో ప్రోత్సాహింపబడ్డాము. మా చుట్టు ప్రక్కల ప్రాంతాలలోని గడప గడపకి వెళ్లి వాటిని మేము పంచుతున్నాము. అనేకమంది హైందవులు ప్రచురణలను తీసుకొని, ఇప్పుడు వాళ్లు ప్రభువైన యేసుక్రీస్తును తెలుసుకున్నారు. దయచేసి మరి ఎక్కువ పంపండి. తెలుగు భాషలో పరిశుద్ధ గ్రంథాలేమన్నా ఉంటే దయచేసి మా బీద విశ్వాసుల కోసం పంపండి. ప్రతిరోజు మేము పాస్టరు అలామో గారి మంచి ఆరోగ్యం కోసం ప్రార్థిస్తున్నాము. దేవుడు మిమ్మల్ని అందరిని దీవించును గాక.

క్రీస్తులో మీ సహోదరుడు,

పాస్టరు కె.పి. — ఆంధ్రప్రదేశ్, భారతదేశం

## ఇటలీ

శుభములు,

మీ డాక్యుమెంటరీని వినగలిగే అవకాశానికి నేనెంతో ఘనత నొందాను. నేను చదవడానికి, ఇతరుల కోసం పంచడానికి మీ ప్రచురణలు కొంత నాకు కావాలి. నేను ఒక పాస్టరుని మరియు ప్రపంచ సువార్తికుడను. నా మనవిని అంగీకరించినట్లైతే, నేను ఘనతనొందినవాడను.

బిషప్ గాడ్విన్ — వెర్సెల్లీ, ఇటలీ

# దేవునిని ఎలా సమీపించాలి

(3వ పేజీ నుండి)

మీరు రక్షింపబడనట్లైతే, ఈ ప్రార్థన చేయడం ద్వారా ఇప్పుడే రక్షింపబడండి:

**నా ప్రభువా నా దేవా, పాపియైన నా ఆత్మ మీద నీ కనికరముంచుము.[13] యేసుక్రీస్తు సజీవుడైన దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను.[14] ఆయన సిలువయందు చనిపోయి నా పూర్వపాపముల క్షమాపణ కొరకు తన ప్రశస్తమైన రక్తమును కార్చెనని నేను నమ్ముచున్నాను.[15] పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు యేసును మృతులలోనుండి లేపెనని నేను నమ్ముచున్నాను,[16] మరియు ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున కూర్చొని నా పాపపు ఒప్పుకోలును నా ప్రార్థనను ఆలకిస్తున్నారని నేను నమ్ముచున్నాను.[17] ప్రభువైన యేసూ, నేను నా హృదయ ద్వారమును తెరచి మిమ్మును ఆహ్వానిస్తున్నాను.[18] నా స్థానమైన కల్వరి సిలువలో మీరు కార్చిన ప్రశస్తమైన రక్తములో నా మురికి పాపములన్నిటిని కడిగి వేయుము.[19] ప్రభువైన యేసూ, మీరు నన్ను తృణీకరించరు; మీరు నా పాపములను క్షమించి నా ఆత్మను రక్షిస్తారు. ఏలయనగా మీ వాక్యమైన పరిశుద్ధ గ్రంథము ఇలాగ సెలవిస్తున్నదని నాకు తెలుసు.[20] మీరు నాతో సహా ఎవరినీ త్రోసివేయరని మీ వాక్యము చెప్తుంది.[21] కాబట్టి మీరు నా ప్రార్థన వినియున్నారని నాకు తెలుసు, మీరు నాకు జవాబు ఇచ్చారని నేను యెరుగుదును, నేను రక్షింపబడ్డానని యెరుగుదును.[22] ప్రభువైన యేసూ, నా ఆత్మను రక్షించినందుకు మీకు వందనములు. కనుక నేను ఇకను పాపము చేయక మీరు ఆజ్ఞాపించినట్లు నడుచుకుని మీకు నా కృతజ్ఞతలు చెల్లించుకొందును.[23]**

---

రక్షణ తరువాత, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో నీటియందు పూర్తిగా మునుగుట ద్వారా బాప్తిస్మము పొందుమని యేసు చెప్పెను.[24] ఇంగ్లీష్ కింగ్ జేమ్స్ వెర్షన్ (K.J.V.) పరిశుద్ధ గ్రంథము మరియు తెలుగులో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా ప్రచురించబడిన పరిశుద్ధ గ్రంథము శ్రద్ధగా చదివి మీ లాభం గురించి, యితరుల లాభం గురించి అది ఏమి చెప్తుందో అది చేయండి.[25]

తండ్రియైన దేవుడు మరియు యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా యిప్పుడు మీలో నివశిస్తారు. మీలోని దేవుని యొక్క దైవిక స్వభావపు అధిక భాగాన్ని మీరు పొందుకునే మార్గం ఒకటుంది. దేవుని యొక్క దైవిక స్వభావం మీలో ఎంత ఎక్కువగా నివశిస్తే, రక్షణ నుండి లక్షలాదిమంది క్రైస్తవులను సులువుగా తొలగింపజేసిన శోధనలకు వ్యతిరేకంగా మీరంత ఎక్కువగా నిలబడగలరు. పరిశుద్ధాత్మలోని బాప్తిస్మము కోసం ప్రార్థించండి.[26] పరిశుద్ధాత్మలోని బాప్తిస్మము ఎలా పొందుకోవాలో, దేవుని పరిశుద్ధ స్వభావాన్ని ఎక్కువగా పొందుకోవటానికి గూర్చిన ఉపదేశాల కోసం మా సాహిత్యాన్ని అడగండి లేదా కాల్ చేయండి. ఎందుకంటే పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీయులకు 12:14).

మీ రక్షణ గురించి ఇతరులకు చెప్పవలెనని ప్రభువు కోరుచున్నారు. మీరు కూడా టోనీ అలామో పాస్టరుగారి సువార్త రచనలకు పంపిణీదారుడు కాగలరు. ఉచితముగా ఆయన రచనలు మీకు పంపించబడును. మరింత సమాచారము కొరకు ఫోన్ చెయ్యండి లేదా ఇమెయిల్ పంపండి. ఈ రచనలను మరెవరితోనైనా పంచుకోండి.

యేసు క్రీస్తు ఆజ్ఞాపించినట్లు లోకమంతా రక్షింపబడవలెనంటే, దేవుని దశమభాగములను, కానుకలను నీవు దోచుకొనవద్దు. "దేవుని నుండి మనుష్యుడు దొంగిలునా? అయినా మీరు నాయొద్ద దొంగిలితిరి. దేని విషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు? పదియవ భాగమును, ప్రతిష్టార్పణలను ఇయ్యక దొంగిలితిరి. మీరు శాపగ్రస్తులైయున్నారు: ఈ జనులందరు నాయొద్ద దొంగిలించుచున్నారు (సమస్త లోకము). నా మందిరములో (ఆత్మలు రక్షింపబడునట్లు) ఆహారముండునట్లు (ఆత్మసంబంధమైన ఆహారము) పదియవ భాగమంతయు (ఆ 'దశమ భాగము' అనగా మీ మొత్తము ఆదాయములో పదియవ వంతు) మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను (సాతాను) నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనము చేయవు, మీ ద్రాక్షతోటలోని పళ్ళు ముందుగానే రాలబోవని రాల్పకయుండునని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు; అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:8–12).

---

**13** కీర్తనలు 51:5, రోమీయులకు 3:10–12, 23 **14** మత్తయి సువార్త 26:63–64, 27:54, లూకా సువార్త 1:30–33, యోహాను సువార్త 9:35–37, రోమీయులకు 1:3–4 **15** అపొస్తలుల కార్యములు 4:12, 20:28, రోమీయులకు 3:25, 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 5:9 **16** కీర్తనలు 16:9–10, మత్తయి సువార్త 28:5–7, మార్కు సువార్త 16:9, 12, 14, యోహాను సువార్త 2:19, 21, 10:17–18, 11:25, అపొస్తలుల కార్యములు 2:24, 3:15, రోమీయులకు 8:11, 1 కొరింథీయులకు 15:3–7 **17** లూకా సువార్త 22:69, అపొస్తలుల కార్యములు 2:25–36, హెబ్రీయులకు 10:12–13 **18** 1 కొరింథీయులకు 3:16, ప్రకటన గ్రంథము 3:20 **19** ఎఫెసీయులకు 2:13–22, హెబ్రీయులకు 9:22, 13:12, 20–21; 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 1:5, 7:14 **20** మత్తయి సువార్త 26:28, అపొస్తలుల కార్యములు 2:21, 4:12, ఎఫెసీయులకు 1:7, కొలొస్సయులకు 1:14 **21** మత్తయి సువార్త 21:22, యోహాను సువార్త 6:35, 37–40, రోమీయులకు 10:13 **22** హెబ్రీయులకు 11:6 **23** యోహాను సువార్త 5:14, 8:11, రోమీయులకు 6:4, 1 కొరింథీయులకు15:10, ప్రకటన గ్రంథము 7:14, 22:14 **24** మత్తయి సువార్త 28:18–20, యోహాను సువార్త 3:5, అపొస్తలుల కార్యములు 2:38, 19:3–5 **25** ద్వితియోపదేశకాండము 4:29, 13:4, 26:16, యెహోషువ 1:8, 22:5, 2 తిమోతి 2:15, 3:14–17, యాకోబు 1:22–25, ప్రకటన గ్రంథము 3:18 **26** యెషయా 28:11–12, యోవేలు 2:28–29, లూకా సువార్త 3:16, 11:9–13, యోహాను సువార్త 1:29–34, 7:37–39, 14:15–29, 15:26, 16:7–14, అపొస్తలుల కార్యములు 1:1–8, 2:1–18, 32–39, 5:29–32, 19:1–7, రోమీయులకు 5:3–5, 15:13

---

మీకు ఆసక్తిగలిగిన మిగతా అంశములపై రచనల కొరకుగాని మరియు ఇతర సమాచారం కొరకు గాని దయచేసి మమ్ములను సంప్రదించండి.

**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 2948 • Hollywood, CA 90078 USA**

**ప్రార్థన మరియు ఇతర సమాచారం కోసం 24 గంటల ఫోన్ లైన్: (661) 252-5686 • Fax (661) 252-4362**

**www.alamoministries.com • taoffice@alamoministries.com**

నిజముగా వారి పూర్ణ హృదయముతో, ఆత్మతో, మనసుతో, బలముతో ప్రభువుని సేవించదలచినవారికి అవసరమైన వాటన్నిటితో నివసించుటకు యుఎస్ ప్రాంతములో టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ వరల్డ్ వైడ్ వారు స్థానము కల్పించుదురు.

**ప్రతిరోజు సాయంత్రం 8 గంటలకు మరియు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మరియు రాత్రి 8 గంటలకు లాస్ ఏంజలస్ ప్రాంతంలోని సంఘం వద్ద ఆరాధనలు జరుపబడును: 13136 Sierra Hwy., Santa Clarita, California 91390, (661) 251-9424**

**కాలిఫోర్నియాలోని హాలీవుడ్లో ఉన్న హాలీవుడ్ బౌల్వార్డ్ అండ్ హైలాండ్ ఎవెన్యూ (Hollywood Boulevard and Highland Avenue, Hollywood, California) మూల వద్ద, ప్రతిరోజు సాయంత్రం 6:30 లకు, ఆదివారాలు మధ్యాహ్నం 1:30 లకు మరియు సాయంత్రం 6:30 లకు, ఆరాధనలు జరుపు స్థలానికి వెళ్లడానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు.**

**ప్రతి మంగళవారము న్యూయార్కు పట్టణములో రాత్రి 8 గంటలకు మరియు మిగతా ప్రాంతాలలో రాత్రి వేళలయందు ఆరాధనలు నిర్వహించబడును.**

**మరింత సమాచారము కొరకు దయచేసి (908) 937-5723 నంబరుకు కాల్ చెయ్యండి. ప్రతి ఆరాధన తరువాత భోజనము ఏర్పాటు చేయబడును.**

**పాత నిబంధనలో క్రీస్తును 333 కంటే ఎక్కువసార్లు బయలు పరచిన ప్రవచనములు చూపించిన *The Messiah* (ది మెస్సయ్య) అనే అలామో పాస్టరుగారి పుస్తకము కోసం అడగండి.**

పాస్టర్ అలామో గారి రచనల డిస్ట్రిబ్యూటర్ గా చేరుట ద్వారా ఆత్మలను పండించు పనిలో కూలివానిగా ఉండండి.

మా రచనలు మరియు ఆడియో వర్తమానములు తపాలా ఖర్చులతో సహా ఉచితం.

వీటిని ఎవరైనా మీకు డబ్బుకి అమ్మడానికి ప్రయత్నిస్తే దయచేసి, (661) 252-5686 నంబరుకు కాల్ చెయ్యండి.

**ఈ రచనలు నిజమైన రక్షణ ప్రణాళికను మోసుకొని వెళ్తున్నవి (అపొ. కార్య. 4:12). వీటిని పారవేయవద్దు, మరెవరికైనా అందించండి.**

**మీలో ఇతరదేశములలో నున్నవారిని, మీ స్వంత భాషలో తర్జుమా చెయ్యమని మిమ్ములను ప్రోత్సాహపరచుచున్నాము.**

**మీరు దీనిని తిరిగి ముద్రించినట్లయితే, దయచేసి ఈ కాపీరైటును మరియు రిజిస్ట్రేషన్ ను పొందుపర్చండి:**

© Copyright May 2016 All rights reserved World Pastor Tony Alamo ® Registered May 2016

TELUGU—VOLUME 23400—*HOW TO APPROACH GOD*